**అభివృద్ధికీ జై కొట్టండి :** హాజీపూర్ మండలం దొనబండలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ భాను ప్రసాద్, వేదికపై ఎమ్మెల్యే దివాకర్‌రావు, మాజీ ఎమ్మెల్యే అరవిందరెడ్డి



**ఐనంలో ఐక్యత అవసరం :** దహెగాం మండలం ఐనం గామస్తులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోనేరు కోనప్ప



**అవ్వలూ ఆశీర్వదించండి :** కాసిపేటలో వృద్ధులతో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం చిన్నయ్య



**గెలుపు నినాదం :** బాల్క సుమన్ గెలుపు కోసం కష్టపడుతామంటున్న యువ నాయకులు





**మరువకు.. మన లచ్చక్కకే ఓటు :** ఆసిఫాబాద్ మండలం జన్కాపూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నాగేశ్వర్‌రావు



**మీ ఓటు మా ఆయనకే :** మంచిర్యాల టౌన్ : రాంనగర్‌లో మహిళను ఓటడుగుతున్న ఎమ్మెల్యే సతీమణి రాజ కుమారి, కౌన్సిలర్ గాదె సత్యం



**సుమనన్నకే ఓటేయాలి :** చెన్నూర్‌లోని ఓ ఇంటి యజమానికి మ్యానిఫెస్టో చూపి ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

# గులాబీ సైన్యం.. గెలుపే ధ్యేయం

## నియోజకవర్గాల్లో జోరుగా బీఆర్‌ఎస్ ప్రచారం

- సభలు, సమావేశాలు, రోడ్‌షోలతో అభ్యర్థులు బిజీ
- అడుగడుగునా ప్రజల బ్రహ్మరథం
- పదేళ్ల ప్రగతి, మ్యానిఫెస్టో గురించి వివరిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్న శ్రేణులు

నియోజకవర్గాల్లో బీఆర్‌ఎస్ ప్రచారం హోరెత్తుతున్నది. గులాబీ సైన్యం గెలుపే ధ్యేయంగా పల్లెపల్లెనా పర్యటిస్తున్నది. ఇంటింటికీ వెళ్లి పదేళ్లలో ప్రభుత్వం సాధించిన ప్రగతి, మ్యానిఫెస్టో గురించి వివరిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నది. ఇక ఎమ్మెల్యే అభ్యర్థులు సభలు, సమావేశాలు, రోడ్‌షోలు నిర్వహిస్తుండగా, ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తున్నది. మంగళవారం క్యాతనపల్లి మున్సిపాలిటీలోని తన స్వగృహంలో నిర్వహించిన చెన్నూరు నియోజకవర్గ స్థాయి 'యువ ఆత్మీయ సమ్మేళనం'లో విప్, ఎమ్మెల్యే బాల్క సుమన్, పార్లమెంట్ సభ్యుడు బోర్లకుంట వెంకటేశ్‌నేతకాని, నాయకుడు డా. రాజా రమేశ్ బాబు పాల్గొన్నారు. గెలుపే లక్ష్యంగా అనుసరించాల్సిన వ్యూహ.. ప్రతి వ్యూహాలపై, సోషల్ మీడియా వినియోగంపై యువకులకు విప్ దిశానిర్దేశం చేశారు. ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం సవాతి. బండాకసా, దాబా గ్రామాల్లో జడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి.. ఎమ్మెల్యే ఆత్రం సక్కుతో కలిసి ప్రచారం చేశారు. మహిళలు మంగళహారతులతో తరలివచ్చి వీర తిలకం దిద్ది స్వాగతంపలికారు. దహెగాం మండలం ఐనం, బీబ్రాలోఎమ్మెల్యే కోనేరు కోనప్ప ప్రచారం చేశారు. వృద్ధులు, యువకులను పలకరించి ఓట్లు అడిగారు. మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం దొనబండ, లక్షెట్టిపేటలో ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు సమావేశాలు నిర్వహించి మ్యానిఫెస్టోపై అవగాహన కల్పించారు. మంచిర్యాల పట్టణంలోని రాంనగర్‌లో ఎమ్మెల్యే సతీమణి రాజ కుమారి ప్రచారం చేశారు. మంచిర్యాలలో మేరుసంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కాసిపేట, ముత్యంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య రోడ్‌షో నిర్వహించగా, ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. స్వచ్ఛందంగా తరలివచ్చి మద్దతు ప్రకటించారు.



**కోనప్ప బలగం :** సిర్పూర్(టీ) మండలం దుబ్బగూడలో ప్రచారం నిర్వహిస్తున్న కోనేరు వంశీ, బీఆర్‌ఎస్ నాయకులు



**కార్మికులారా.. కదలిరండి :** శ్రీరాంపూర్ : ఎస్సార్పీ-1 గనిపై మాట్లాడుతున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు



**మ్యానిఫెస్టో మంచిగుంది కదా :** దండేపల్లి మండలం గుడిరేవులో మహిళకు మ్యానిఫెస్టో పత్రం ఇచ్చి ఓటు అడుగుతున్న బీఆర్‌ఎస్ యూత్ నాయకులు